NATIONAL SENIOR CERTIFICATE EXAMINATION
NOVEMBER 2018

# TELUGU SECOND ADDITIONAL LANGUAGE: PAPER I

Time: 2 hours 100 marks

---

**PLEASE READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY**

1. This question paper consists of 14 pages. Please check that your question paper is complete.
2. Read the instructions to each question carefully.
3. Answer ALL the questions.
4. All answers must be in Telugu.
5. You may use the last four pages of the Answer Book for rough work. Cross out all rough work before handing in your Answer Book.
6. It is in your own interest to write legibly and to present your work neatly.

---

IEB Copyright © 2018

**SECTION A**

## 1 - వ భాగము

## గ్రహించుట

ఇచ్చిన సింహము - కుందేలు కథను చదివి, అర్థం చేసుకుని, అడిగిన ప్రశ్నలకు అడిగినట్లుగా వివరంగా జవాబులను తెలుగులో వ్రాయండి.

# సింహము - కుందేలు

ఒక అడవిలో ఒక సింహము ఉండెను. అది అడవిలోని అన్ని జంతువులను వేటాడి చంపి తిను చుండెను. ప్రతి రోజు అనేక జంతువులు మరణించు చుండెను. అందువలన అడవిలోని జంతువులన్నియు సభచేసి సింహముతో ఒక ఒప్పందము చేసికొన్నవి. ఆ ఒప్పందము ప్రకారము దినమునకు ఒక జంతువు చొప్పన సింహమునకు ఆహారముగా వెళ్ళుటకు తీర్మానించినవి. అప్పటి నుండి ప్రతి రోజు ఒక జంతువు సింహమునకు ఆహారముగా వెళ్ళుచుండెను. ఇట్లు కొంతకాలము జరిగెను. ఒక నాడు కుందేలు వంతు వచ్చినది. కుందేలు చాల చిన్న జంతువు. అయినను అది తన బుద్ధి బలముతో సింహమును మోసము చేసి చంపదలచెను. సింహపు బారినుండి తప్పించుకొనుటకై అది ఒక ఉపాయమును ఆలోచించేను. కుందేలు చాల ఆలస్యముగ సింహము కడకు వెళ్ళెను. సింహము మిక్కలి ఆకలిలో ఆలస్యమైన దనెడు కోపముతో గర్జించు చుండెను. అప్పుడు కుందేలు గడగడ వణుకుతతూ "మహాప్రభూ! నేను సరిగా వేళకు బయలుదేరితిని. అడవి మధ్యలో నన్ను మరియొక సింహము అడ్డగించినది".

నేను మీ పరాక్రమమును గురించి చెప్పితిని. అందులకు ఆ సింహము "మండిపడి ఈ అరణ్యమున నేను కాక మరియొక సింహమున్నదా! అట్లయిన మీ రాజును పిలుచుకొనిరమ్ము" అని చెప్పినది. పిమ్మట నేను ఎట్లో తప్పించుకొని వచ్చితిని. "కనుకనే

ఇంత ఆలస్యమైనది." అని పలికినది. అందులకు ఆ సింహము కోపించి, "వెంటనే ఆ సింహము కడకు నన్ను తీసికొని పొమ్ము. ఎవరు పరాక్రమ వంతులో తేల్చెదను." అని పలికెను. కుందేలు ఆ సింహమును ఒక పాడుబడిన నూతివద్దకు తీసికొని వెళ్ళినది. "ప్రభూ, ఆ సింహము ఇందులోనే ఉన్నది". అని బావిలోనికి చూపినది. అది బావి నీటిలో తన నీడను చూచి మరియొక సింహమని తలచి దానిని చంపుటకు బావిలోకి దూకి మరణించినది. అప్పటినుండి అడవిలోని జంతువులకు సింహపు బాద తప్పినది. కుందేలు బుద్ధిబలమునకు అన్ని జంతువులు మెచ్చుకొన్నవి.

**నీతి: ఈ కథవలన "దేహబలము కన్న, బుద్ధిబలమే గొప్ప" అను నీతిని తెలిసికొను చున్నాము.**

## "పెద్ధ బాలశిక్ష – 1"

1.1 పైన ఇచ్చిన సింహము - కుందేలు కథను చదివి ఈ క్రింది ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

1.1.1 అడవిలోని జంతువులన్నియు సభచేసి సింహముతో ఏమి చేసికొన్నవి? (2)

1.1.2 ప్రతి రోజు ఎన్ని జంతువులు సింహమునకు అహారముగా వెళ్ళుచుండెను? (2)

1.1.3 కుందేలు భుద్ధిబలముతో సింహమును ఏమి చేయదలెచను? (2)

1.1.4 కుందేలు సింహమును ఎక్కడికి తీసుకొని వెళ్ళెను? (2)

1.1.5 సింహము నూతిలో తన బింబమును చూచి ఏమి చేసెను? (2)

IEB Copyright © 2018 

1.2 ఈ క్రింది వాక్యములు నిజమా లేక అబద్ధమా?

1.2.1 ఒక అడవిలో ఒక ఏనుగు ఉండెను. (1)

1.2.2 కుందేలు చాలా పెద్ద జంతువు. (1)

1.2.3 ఉపాయమును ఆలోచించిన కుందేలు తొందరగా సింహము దగ్గరకు వెళ్ళెను. (1)

1.2.4 సింహమును చంపుటకు కుందేలు వేటగాడిని తోడు తీసుకొని వెళ్ళినది. (1)

1.2.5 బుద్ధిబలము కన్న దేహబలము గొప్ప. (1)

1.2.6 సింహము ఏనుగుతో పోరాడి చనిపోయెను. (1)

1.2.7 కుందేలుకు నక్క ఆలోచన చెప్పెను. (1)

1.2.8 సింహమును ఎలుక కాపాడ దలెచను. (1)

1.2.9 కోతి ఎగిరి పోయి చెట్టు కొమ్మ మీద కూర్చుండెను. (1)

1.2.10 సభలో అన్ని జంతువులు కలిసి ఒక ఒప్పందం చేసుకొన్నవి. (1)

1.3 క్రింది పదములకు బహువచనములు వ్రాయండి.

1.3.1 సింహము (1)

1.3.2 కుందేలు (1)

1.3.3 జంతువు (1)

1.3.4 అడవి (1)

1.3.5 అరణ్యము (1)

IEB Copyright © 2018

1.4 **క్రింది వాక్యములలోని ఖాళీలను పూరించండి.**

**1.4.1.** ఆ సింహమును ఒక **1.4.2** నూతివద్దకు తీసికొని **1.4.3.** "ప్రభూ, ఆ సింహము **1.4.4.** ఉన్నది". అని బావిలోనికి **1.4.5.** అది బావి నీటిలో తన **1.4.6.** చూచి మరియొక సింహమని తలచి దానిని **1.4.7.** బావిలోకి దూకి **1.4.8.** అప్పటినుండి అడవిలోని **1.4.9.** లకు సింహపు బాద తప్పినది. కుందేలు బుద్ధిబలమునకు అన్ని జంతువులు **1.4.10.** (10)

1.5 **క్రింది పదములను క్రమ పరచి సరిగా వ్రాయండి.**

1.5.1 హ ం ము సి (1)

1.5.2 లు ం దే కు (1)

1.5.3 లు ం పు తు జ (1)

1.5.4 య ఉ పా ము (1)

1.5.5 డ గ డ గ (1)

1.5.6 ప ం డి డి మ (1)

1.5.7 అ ణ్య ర ము (1)

1.5.8 ర ం మ ణి ను చె (1)

1.5.9 హ ల ము బ దే (1)

1.5.10 ల ద్ధి బు ము బ (1)

1.6 క్రింది వాక్యములను క్రమ పరచి సరి అయిన అర్థం వచ్చే టట్లువ్రాయండి.

1.6.1 ఒక సింహము లో ఉండెను అడవి ఒక (1)

1.6.2 అది ఆలోచించెను ఉపాయము ఒక (1)

1.6.3 సింహము కుందేలు కడకు ఆలస్యముగ చాల వెళ్ళెను (1)

1.6.4 జంతువులు అన్ని బుద్ధిబలమునకు కుందేలు కొన్నవి మెచ్చు (1)

1.6.5 బలము బలము బుద్ధి దేహ గొప్ప కన్న (1)

1.6.6 వేళకు బయలు సరిగా మహాప్రభూ! నేను దేరితిని (1)

1.6.7 వచ్చితిని నేను పిమ్మట తప్పించుకొని ఎట్లో (1)

1.6.8 గురించి మీ నేను చెప్పితిని పరాక్రమమును (1)

1.6.9 వంతులో ఎవరు తేల్చెదను పరాక్రమ (1)

1.6.10 లోనికి అని చూపినది బావి (1)

1.7 క్రిందఇచ్చినఖాళీలనుసరిఅయినపదమునుఎన్నుకొని పూరించుము.

1.7.1 ఒక అడవిలో ఒక ______________ ఉండెను.

(a) పులి

(b) ఏనుగు

(c) సింహము

(d) కుక్క (1)

IEB Copyright © 2018

1.7.2 ఒకనాడు _______________ వంతువచ్చినది.

(a) పాము

(b) కోతి

(c) కుందేలు

(d) ఎలుగుబంటి (1)

1.7.3 దినమునకు ఒక జంతువు చొప్పున సింహమునకు ఆహారముగా వెళ్ళుటకు _____________________________

(a) ఉపకారము

(b) అపకారము

(c) తీర్మానించినవి

(d) సహకారము (1)

1.7.4 దేహ ________ కన్న బుద్ధిబలము గొప్ప.

(a) కలము

(b) బలము

(c) పలము

(d) స్థలము (1)

1.7.5 **సింహము బారి నుండి తప్పించు కొనుటకై అది ఒక ________ ను ఆలోచించెను.**

(a) **అపాయము**

(b) **సహాయము**

(c) **ఉపాయము**

(d) **వెటకారము** (1)

**60 marks**

IEB Copyright © 2018

**SECTION B**

# రెండవ భాగము – గ్రహించుట

**ఈ క్రింద ఇచ్చిన పాఠమును చదివి, అర్థం చేసుకొని అడిగిన ప్రస్నలకు జవాబులు వ్రాయండి.**

## బాతు – బంగారు గుడ్డు

అనగా అనగా ఒక ఊరు. ఆ ఊరిలో ఒక అవ్వ, తాత ఉండేవారు.

వారు ఒక బాతును పెంచుతూ ఉండేవారు.

అది రోజు ఒక బంగారు గుడ్డు పెడుతూ ఉండేది.

వాటిని అమ్మి వారు చాలా డబ్బు కూడబెట్టారూ.

ఒక నాడు వారికి వింత ఆలోచన కలిగింది.

ఆ బాతు రోజు బంగారు గుడ్డు పెడుతుంది కదా!

దాని కడుపు నిండా చాలా బంగారం ఉంటుందను కున్నారు.

దాని కడుపు కోస్తే సరి!  ఆ బంగారం అంతా తమకు

ఒకేసారి దక్కుతుందని ఆశపడ్డారు.

వెంటనే ఒక కత్తితో దాని కడుపు కోశారు.

తీరచూడగా, మామూలు బాతులాగే దాని కడుపులోనూ

రక్తం, మాంసం ఉన్నాయి.

బంగారు గుడ్లు పెట్టే బాతు పోయింది కదా!

అందుకు వారు చాలా విచారించారు.  వారి దురాసకు వారిని

వారే నిందించుకున్నారు.

"తెలుగు చదువు"

**బాతు – బంగారు గుడ్డు కథను చదివి, అర్థం చేసుకొని అడిగిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.**

2.1 **ఇచ్చిన జవాబులనుండి సరిఅయిన జవాబును వ్రాయండి.**

2.1.1 **ఈ కథ పేరు ఏమి?**

(a) **అవ్వ – తాత**

(b) **కుక్క – నక్క**

(c) **అవ్వ – కాకి**

(d) **బాతు – బంగారు గుడ్డు** (1)

2.1.2 **వింత ఆలోచన ఎవరికి కలిగింది?**

(a) **బాతుకు**

(b) **అవ్వకు**

(c) **తాతకు**

(d) **అవ్వ, తాతకు** (1)

2.1.3 **గుడ్డును అమ్మి ఏమి చేసారు?**

(a) ఎక్కువ బాతులు కొన్నారు

(b) యాత్రలకు వెళ్ళారు

(c) దానం చేశారు

(d) చాలా డబ్బు కూడబెట్టారు (1)

2.1.4 **ఆ బాతుని ఏమి చేశారు**?

(a) గొంతు నులిపి చంపారు

(b) బాతును అమ్మేశారు

(c) బాతును కట్టి వ్రేలాడదీశారు

(d) ఒక కత్తితో కడుపు కోశారు (1)

2.1.5 **ఈ కథను ఏ పుస్తకం నుండి తీశారు**?

(a) **ఆంధ్ర భారతి**

(b) **కన్యాశుల్కము**

(c) **దురాశాలు**

(d) **తెలుగు చదువు** (1)

2.2 **క్రింది పదములకు బహువచనములను వ్రాయండి.**

2.2.1 **కత్తి** (1)

2.2.2 **ఊరు** (1)

2.2.3 **ఒక** (1)

2.2.4 **అవ్వ** (1)

2.2.5 **తాత** (1)

2.3 **ఈ కథ నీతి ఏమి?** (2)

2.4 **ఈ క్రింది పదములకు వ్యతిరేక పదములను వ్రాయండి.**

2.4.1 **బంగారు** (1)

2.4.2 **చంపెను** (1)

2.4.3 **ఉండెను** (1)

2.4.4 **ఆశ** (1)

2.5 **ఈ క్రింది పదములు నిజమా లేక అబద్ధమా?**

2.5.1 **ఒక రోజు ఆ బాతును ఒక నక్క తీసుకొని వెళ్ళినది.** (1)

2.5.2 **తాత అవ్వకు తెలియకుండా బాతును అమ్మివేశెను.** (1)

2.5.3 **ఒక రోజు ఆ బాతు పారిపోయెను.** (1)

2.5.4 **బాతు కడుపు నిండా పురుగులు ఉండెను.** (1)

**20 marks**

**SECTION C**

**POEMS – పద్యములు**

3.1 క్రింది ఖాళీలను సరిఐన పదములతో పూర్తి చేయండి.

**అల్పుడెపుడు (3.1.1) ఆడంబరముగాను**

**సజ్జ (3.1.2) బల్కు (3.1.3)**

**కంచు మ్రోగినట్లు (3.1.4) మ్రోగునా?**

**విశ్వదాభిరామ (3.1.5) వేమ!**

**మేడి (3.1.6) చూడ మేలిమై యుండును**

**పొట్ట (3.1.7) చూడ (3.1.8) లుండు**

**పిరికివాని (3.1.9) బింక మీలాగురా**

**విశ్వదాభి (3.1.10) వినురవేమ!**

**"వేమన శతక నీతులు"**

(10)

IEB Copyright © 2018

ప్ర. 3.2 క్రింద ఇచ్చిన బుర్రుపిట్ట గేయమును చదివి అడిగిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.

## బుర్రుపిట్ట, బుర్రుపిట్ట

బుర్రుపిట్ట, బుర్రుపిట్ట తుర్రుమన్నది,
ఏమిటని పలుకరిస్తే గుర్రు మన్నది,
మూతి ముడిచి మూలనక్కి కూర్చున్నది,
మాయదారి మంకుపట్టు మానన్నన్నది,
అత్తగారి పెత్తనం సాగ నీయనన్నది,
మామగారి మంచిమాటలు విననన్నది,
ఉమ్మడింటి కాపురం చేయనన్నది,
పట్నంలో కాపురం పెడతామన్నది,
అమ్మ తెచ్చిన కొత్త చీర కట్టనన్నది,
అక్క తెచ్చిన మల్లెపూలు ముడవనన్నది,
బావ చెచ్చిన బంగారం ముట్టనన్నది,
మగని చేత మొట్టికాయ తింటనన్నది,

"పెద్ధ బాలశిక్ష – 1"

3.2 **క్రింది పదములకు బహువచనములను వ్రాయండి.**

**ఉదా: పిట్ట → <u>పిట్టలు</u>**

3.2.1 **మూల** (1)

3.2.2 **మాట** (1)

3.2.3 **చీర** (1)

3.2.4 **మల్లెపువ్వు** (1)

3.2.5 **మొట్టికాయ** (1)

3.3 **ఈ క్రింది పదములను సరిగ్గ వ్రాయండి.**

**ఉదా: ట్టి య కా మొ → <u>మొట్టికాయ</u>**

3.3.1 **ర్రు న్న ది మ తు** (1)

3.3.2 **న్న న న ది మా** (1)

3.3.3 **న ది న్న వి న** (1)

3.3.4 **ది క న ట్ట న్న** (1)

3.3.5 **ది న య నీ న్న** (1)

**20 marks**

**Total: 100 marks**

IEB Copyright © 2018